ప్రజాశక్తి

బుధవారం 4 సెప్టెంబర్ 2024

8 పేజీలు


విశాఖపట్నం


అనకాపల్లి



మాట్లాడుతున్న అమర్‌జిత్ కౌర్

ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మే హక్కు మోడీకి లేదు

వార్త మెయిన్‌లో..

సచివాలయ ఉద్యోగుల

బదిలీలకు రంగం సిద్ధం

- ఉమ్మడి విశాఖ జిల్లాలో 1228 మంది దరఖాస్తు
- త్వరలో కౌన్సెలింగ్ తేదీలు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధమవుతోంది. ఈ నెల 15 వరకు ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గడువు పెంచింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ప్రాతిపదికన విశాఖ జిల్లా కలెక్టర్ బదిలీలు నిర్వహించనున్నారు. బదిలీలకు సంబంధించి కౌన్సిలింగ్ తేదీలను కొద్ది రోజుల్లో ప్రకటించనున్నారు. బదిలీలకు తమ సమ్మతి తెలుపుతూ ఇప్పటికే ఉమ్మడి విశాఖ జిల్లాలో 1228 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తుల ఆధారంగా మ్యూచువల్, స్పౌజ్, మెడికల్, వికలాంగులు, వితంతువులకు బదిలీల్లో తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఉద్యోగుల బదిలీలకు సిఫార్సు లేఖలు ఎమ్మెల్యేలు, ఎంపీల నుంచి విశాఖ జిల్లా కలెక్టర్‌కు వెళు_న్నాయి. అనకాపల్లి జిల్లాలో 522 గ్రామ, వార్డు సచివాలయాల్లో వివిధ కేటగిరీలకు చెందిన ఉద్యోగులు 3,723 మంది పనిచేస్తున్నారు. వీరిలో 823 మంది బదిలీకి దరఖాస్తు చేసుకున్నారు. ఎఎన్ఎమ్, మిగతా 2లో..

ఆసుపత్రుల్లో ఫైర్, ఎలక్ట్రిసిటీ ఆడిట్లు తప్పనిసరి

వార్త 2లో..

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు 10న రాస్తారోకోలు

వార్త మెయిన్‌లో..

స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డిగా శక్తిమణి ?

ప్రజాశక్తి - ఉక్కునగరం : వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నూతన సిఎమ్‌డిగా ఎస్.శక్తిమణి రానున్నట్లు సమాచారం. ప్లాంట్ సిఎమ్‌డి కోసం మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ఇంటర్వ్యూలకు దుర్గాపూర్ స్టీల్‌ప్లాంట్ వర్క్స్ ఇడి దీప్తేందు ఘోష్, ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావన్కోర్ సంస్థ ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్.శక్తిమణి హాజరయ్యారు. వీరిద్దరిలో అర్హతలు ఉన్న వ్యక్తిగా శక్తిమణినే ఉన్నందున పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ ఎలక్షన్ బోర్డు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఆయన ఎంపిక దాదాపు ఖరారైందని, ఆ క్రమంలో కొన్ని ప్రక్రియలు పూర్తయ్యేందుకు సమయం పడుతుందని సమాచారం.

స్టీల్‌ప్లాంట్ ప్రస్తుత సిఎమ్‌డి అతుల్‌భట్ ఉద్యోగ కాలం నవంబర్‌తో ముగియనుంది. ఈలోగానే అన్ని లాంఛనాలూ పూర్తిచేసుకుని శక్తిమణి విధుల్లో చేరనున్నట్లు తెలుస్తోంది.

కొనసాగుతున్న రైళ్ల రద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయవాడ - రాజమండ్రి మధ్య రైల్వే ట్రాక్ దెబ్బతినడంతో విశాఖపట్నం మీదుగా ప్రయాణించే పలు రైళ్లను అధికారులు రద్దు చేశారు. ఈ క్రమంలో 20812 నాందేడ్ - విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 12868 పుదుచ్చేరి - హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 20707 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందేభారత్ ఎక్స్‌ప్రెస్, 20708 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్, 20833 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్, 20834 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లను బుధవారం రద్దు చేసినట్టు ఓ ప్రకటనలో వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి..

బదిలీలకు రంగం సిద్ధం

వెటర్నరీ, వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ సచివాలయ ఉద్యోగులకు బదిలీ నుంచి మినహాయింపును ప్రభుత్వం ఇచ్చింది. ఈ - క్రాప్ నమోదు వుండడంతో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు బదిలీల నుంచి మినహాయించగా, మిగిలిన మూడు శాఖలకు సంబంధించిన ఉద్యోగులను సర్దుబాటు చేయడంతో ప్రస్తుత బదిలీల నుంచి మినహాయింపు లభించింది.

అనకాపల్లి జిల్లాలో బదిలీకానున్న గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల్లో 96 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, 126 మంది మహిళా పోలీసు, 96 మంది గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు, 124 మంది డిజిటల్ అసిస్టెంట్లు, 165 మంది సర్వేయర్లు, 109 మంది విఆర్ఒలు, 107 మంది వెల్ఫేర్ అసిస్టెంట్లు ఉన్నట్లు సమాచారం. కౌన్సిలింగ్ తేదీలు ప్రకటించిన తరువాత ఆ తేదీల ప్రకారం దరఖాస్తు చేసుకున్న సచివాలయ ఉద్యోగులు హాజరుకావాల్సివుంది.

బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కొత్త డిపాజిట్ పథకం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా 7.90 శాతం కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తూ 333 రోజుల 'స్టార్ ధన్ వృద్ధి ఫిక్స్‌డ్ డిపాజిట్' పథకాన్ని సూపర్ సీనియర్ సిటిజన్ల కోసం ప్రారంభించిందని బ్యాంకు విశాఖపట్నం జోన్ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్.సీతారాం తెలిపారు. 333 రోజుల ట్రినిటీ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని సీనియర్ సిటిజన్స్‌కు 7.75 శాతం, ఇతరులకు 7.25 శాతం రేటుతో అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై లోన్, అకాల విత్‌డ్రా సౌకర్యం కూడా అందుబాటులో ఉందని అన్నారు. 333 రోజుల స్టార్ ధన్ వృద్ధి ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను తెరవడానికి కస్టమర్లు ఏదైనా బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిని సందర్శించవచ్చునని తెలిపారు. బిఒఐ ఓమ్నీ నియో యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను కూడా ఉపయోగించవచ్చునని చెప్పారు. సవరించిన రేట్లు సెప్టెంబర్ 1 నుంచి అమలులో ఉంటాయన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై 5న ఎపిఇపిడిసిఎల్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, షిఫ్ట్ ఆపరేటర్లు, ఎటిపి ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మీటర్ రీడర్స్, స్టోర్స్‌లో పనిచేస్తున్న హమాలీలతో పాటు పర్మినెంట్‌యేతర కార్మికులందరి సమస్యలనూ పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5న అన్ని సిఎండి ఆఫీసుల వద్ద ధర్నాలు జరుగుతున్నాయని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి ఆఫీసు వద్ద జరుగుతున్న ధర్నాలో ఐదు జిల్లాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికున్ని రెగ్యులర్ చేయాలని, 2022 పిఆర్‌సి వేతనాల ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, వాచ్‌మ్యాన్ నుండి షిఫ్ట్ ఆపరేటర్లుగా చేరిన కార్మికులకు పాత ఆపరేటర్లతో సమానంగా రూ.27,953 వేతనం చెల్లించాలని, మీటర్ రీడర్స్‌కు పీస్ రేట్ విధానాన్ని రద్దుచేసి నెలవారీ జీతాలు ఇవ్వాలని, స్టోర్స్‌లో పనిచేస్తున్న హమాలీలకు, బిల్ కలెక్టర్‌కు ఉద్యోగ భద్రత కల్పించి నేరుగా యాజమాన్యమే జీతాలు చెల్లించాలని కోరారు. ప్రతి సబ్ స్టేషన్‌లోనూ వాచ్‌మ్యాన్‌ను తప్పకుండా నియమించాలని, పెయిడ్ హాలీడేస్ అన్ని జిల్లాల్లో ఇవ్వాలని, ప్రమాదం జరిగినా, అనారోగ్యం పాలైనా కార్మికునికి, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వమే పూర్తిగా వైద్యం అందించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు చెల్లించాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా జరుగుతుందన్నారు. కావున విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, పీస్ రేట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

క్రిమి సంహారక మందులు వినియోగిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : జిల్లాలో విక్రయిస్తున్న పండ్లు, ఆకుకూరలు, కూరగాయలలో మోతాదుకు మించి క్రిమి సంహారక మందులను వాడినట్లు నిర్ధారణ అయితే ఏడేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించబడుతుందని ఆహార భద్రత అధికారి జివి.అప్పారావు విక్రయ కేంద్రాల యజమానులను హెచ్చరించారు. మంగళవారం నగర పరిధిలోని రైతు బజార్లలో ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 34 శాంపిళ్లను ఫుడ్ ల్యాబ్‌కు పంపించామని, ల్యాబ్ రిపోర్టులో క్రిమిసంహారక మందులు వాడినట్లు నిర్ధారణ అయితే శిక్ష తప్పదని అన్నారు.

జర్నలిస్టుల పెండింగ్ సమస్యలపై పోరాటాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జర్నలిస్టుల పెండింగ్ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అన్నివిధాలా పోరాడుతుందని సంఘం రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు అన్నారు. సంఘం విశాఖపట్నం శాఖ, అనుబంధ సంఘాలైన బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల సమావేశం మంగళవారం ఓ హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా శుక్రవారం సభ్యులకు వినాయక ప్రతిమలు, మొక్కలు, చవితి కథా పుస్తకం పంపిణీ చెయ్యాలని నిర్ణయించారు. సమావేశంలో ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పి.నారాయణ, జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ

ఆన్‌లైన్ లే-అవుట్ నెం.1086/0009/ఎల్‌పి/జడ్6/2024 — తేది.21-08-2024

నోటిఫికేషన్

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, విశాఖపట్నం, గాజువాక జోన్-6 పరిధిలో 86వ వార్డు ఫకీర్తకీయ గ్రామం, గాజువాక మండలం నందు సర్వే నెంబర్లు 57/పి, 60/పి, 88/పి లకు చెందిన సుమారు 3.9009 ఎకరాలు విస్తీర్ణం గల భూమి యందు లే-అవుట్ అభివృద్ధి పరచుటకుగాను(1) శ్రీ విజయ రామరాజు రుద్రరాజు (2) సంధ్య లవన రుద్రరాజు (3) రుద్రరాజు విజయలక్ష్మి, Rep.by Bright Rising LLP అను వారు ఆన్‌లైన్ ద్వారా లే-అవుట్ ఫైల్ నెంబర్.1086/0009/ఎల్‌పి/జడ్6/2024, తేది.10.05.2024దిలో అనుమతులు పొందియున్నారు.

కావున పైన తెలుపబడిన అంశములు, యదార్థముల దృష్ట్యా మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో గల యావన్మందికి యిందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన తెలుపబడిన భూమి యాజమాన్యపు హక్కు విషయమై మరియు లే అవుట్ అభివృద్ధి అనుమతులు మంజూరు జారీ చేయు విషయములో ఏ విధమైన అభ్యంతరములు ఉన్న యెడల తగు రికార్డులు, డాక్యుమెంట్లు ఆధార ఋజువులతో టౌను ప్లానింగు విభాగం, జోన్-6 గాజువాక జోనల్ కార్యాలయం, మహా విశాఖ నగర పాలక సంస్థకు వ్రాత పూర్వకంగా యీ నోటిఫికేషన్ ప్రచురితమైన తేదీ నుండి 7 రోజులలోగా అభ్యర్థనలు సమర్పించుకొనవలసినదిగా యిందు మూలముగా కమీషనరు, మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం వారు తెలియజేయుచున్నారు, ఆ తదుపరి అందిన అభ్యంతరములు ఎట్టి పరిస్థితులలో పరిశీలించబడవని యిందుమూలముగా తెలియజేయడమైనది.

తేది.21-08-2024, విశాఖపట్నం — కమీషనర్, జివిఎమ్‌సి, విశాఖపట్నం

ఫైర్, ఎలక్ట్రిసిటీ ఆడిట్లు తప్పనిసరి

ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాల సమావేశంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రతి ఆసుపత్రి ఫైర్ ఆడిట్, ఎలక్ట్రిసిటీ ఆడిట్, మాక్ డ్రిల్ ప్రక్రియలను తప్పనిసరిగా పాటించాలని విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు సమక్షంలో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, కీటక జనిత వ్యాధుల గురించి చెబుతూ ఆ వ్యాధులను అరికట్టడంలో ఆసుపత్రుల నిర్వాహకులు తమ వంతు సహకారం అందివ్వాలన్నారు. ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాలు, పవర్ షార్ట్ సర్క్యూట్ మొదలగు ప్రమాదాలు జరిగినప్పుడు మొదటగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి తెలియజేయాలన్నారు. టిబి నోటిఫికేషన్స్, రిపోర్ట్స్, వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణుల ప్రసవాలు, సేవల విషయాలను సంబంధిత ఆరోగ్య అధికారికి తెలియజేయాలన్నారు. ఎన్‌టిఆర్ వైద్య సేవ గుర్తింపుగల ప్రైవేటు ఆసుపత్రుల వారు అదనపు రుసుములు వసూలు చేయరాదన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ - 2002 ప్రకారం ఆసుపత్రులు నమోదు తప్పనిసరి అని తెలిపారు. పిసిపిఎన్ డిటి యాక్ట్ ప్రకారం అన్ని ఆల్ట్రా సౌండ్ కేంద్రాల నమోదు తప్పనిసరి అన్నారు. లింగ నిర్ధారణ చేయరాదన్నారు. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పత్రాలన్నీ క్రమం తప్పకుండా అప్డేట్‌గా ఉంచుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి సహకరించాలని తెలిపారు

తొలగించిన డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మద్దిలపాలెం వద్దగల విశాఖపట్నం - 1 డిపోలో పార్వతీపురం టిడిపి ఎమ్మెల్యే వద్ద పనిచేస్తున్న ఐదుగురు అద్దె బస్ డ్రైవర్లను యజమాని ఎటువంటి నోటీసులూ ఇవ్వకుండా అక్రమంగా విధుల నుంచి తొలగించడాన్ని హైర్ బస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.సత్యన్నారాయణ, విశాఖ జిల్లా అధ్యక్షులు కెజెఎ.అప్పారావు, ఎపిపిటిడి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తులసీరాంలు తీవ్రంగా ఖండించారు. అద్దె బస్ యజమానైన టిడిపి ఎమ్మెల్యే బి.విజయచంద్ర చర్యలను ఖండిస్తూ మంగళవారం విశాఖ వన్ డిపో గేటు ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మూడు నెలల క్రితం శ్రీకాకుళంలో బస్ ప్రమాదం జరిగితే డ్రైవర్ శ్రీనివాస్‌ను కనీసం హాస్పిటల్‌కు కూడా తీసుకువెళ్లలేదన్నారు. డ్యూటీలో చేయి, కాలువిరిగి హాస్పిటల్‌లో వైద్యం పొందుతుంటే నేటికీ ఆర్టీసీ అధికారులు, బస్ యజమాని పరామర్శ చేయకపోవడాన్ని తప్పుబట్టారు. సదరు ఎమ్మెల్యేకు చెందిన ఆరు బస్సులను ఆర్టీసీలో అద్దెకు తిప్పుతున్నారన్నారు.

ఆయన ఆర్టీసీ సంస్థతో చేసుకున్న అగ్రిమెంటులో కార్మిక చట్టాలు, హాలీడేస్, వేతనాలు అమలు చేయాలని రాతపూర్వకంగా ఉన్నా వేటినీ అమలు చేయడం లేదన్నారు. పైగా ఐదుగురు డ్రైవర్లను కేవలం కెఎంపిఎల్ ఆరు కిలో మీటర్లు రావటం లేదన్న నెపంతో అక్రమంగా తొలగించారన్నారు. సమస్యను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అర్జున్, రవి, శంకర్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి జివిఎంసి స్థాయీ సంఘ సమావేశం రద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో బుధవారం జరగాల్సిన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశం రద్దయినట్టు జివిఎంసి కార్యదర్శి ఎంవిడి.ఫణిరామ్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వరద ముంపు సహాయక చర్యల్లో పాల్గొనేందుకు జివిఎంసి అధికారులు విజయవాడకు మంగళవారం పయనమైనందున ఈ సమావేశాన్ని రద్దు చేసినట్టు పేర్కొన్నారు.

దుర్గాలమ్మ ఆలయం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నగరంలోని పూర్ణా మార్కెట్ ప్రాంతంలో ఉన్న శ్రీ దుర్గాలమ్మ అమ్మ వారి హుండీ లెక్కింపు మంగళవారం జరిగింది. ఐదు నెలల కాలానికిగాను రూ.12 లక్షల నగదు, ఇవి కాకుండా బంగారం, వెండి రూపంలో కానుకలు వచ్చాయి. 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శేఖర్ బాబు, భక్తి మంగరాజు, నిమ్మ శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE CUM SC & ST COURT AT : VISAKHAPATNAM
A.S.228/2019

Between:
Nishtala Venkata Subrahmanya Satya Sai, Rep. by his GPA Holder Nishtala Padmavathi ...Appellant
And
Stanley Constructions Pvt.Ltd., Rep. by its Director Stanley Prasen&6 others...Respondents

NOTICE

To,
R-5: Smt. Bandaru Seetha Devi, W/o. Surya Rao,R/at D.No.29-13-15, Lalitha Colony, Dabagardens, Visakhapatnam-20.
R-6: Smt. Bandaru Sri Lakshmi Devi, W/o. Appa Rao,Rest -do-
R-7: Smt. Rongali Padma Sri, W/o. Joga Rao,R/at D.No.29/9/5/8, Dalam Arcade, Flat No.8, Lalitha Colony, Dabagardens, Visakhapatnam-20.

Notice is hereby given that the above named appellant filed the above Appeal A.S.228/2019 against you.The said appeal stands posted to **03-10-2024.** Issue notice to all of you by way of publication.You are hereby called upon to appear in the above named Court in person or by a Pleader on **03-10-2024** at **10:30 A.M.,** to answer the same, failing which the matter will be decided in your absence and disposed of exparte.

(By Order of the Hon'ble Court)
K. PRABHAVATHI,
Advocate for Appellant,
Ramalakshmi Estates, Pedawaltair,
Visakhaptanam-17.

IN THE HONOURABLE COURT OF THE II nd ADDITIONAL SENIOR CIVIL JUDFE AT VISAKHAPATNAM
I.P.NO.33/2024

Between:
Ayitham Jahanmaohan Rao, S/o. Aithyam Suryanarayana, Hindu, aged 42 years, at present, D.No.21-114/4,Swathantranagar, Near Nookalamma Thalli Temple, Madhuruwada, Visakhapatnam-530048, Aadhar Card No: 9225 8066 2347. **...Petitioner/Debtor**
And:
1) **Savukari Babu Rao,** S/o. Bhaskara Rao, Adjacent to Union Bank of India, Ayyappanagar, Kommadi, Visakhapatnam-530048.
2) **Kolli Ramakrishna,** S/0.Suryanarayana, Near Mee Seva, Beside Kulfi Ice Cream, Swathantranagar, Madhuruwada, Visakhapatnam-530048.
3) **Bevara Rukmini,** W/o, Bevara Markandailu, Adjacent to I.C.I.C.I Bank, Sagarnagar, Visakhapatnam-530045.
4) **J.Dorababu, Running Laxmi Group Chits & Finance,** Near Srujana School Last Bus Stop, Pothinamallayyapalem, Visakhapatnam-530041.
5) **Adinarayana, Beside Roopesh Kirana,** Madhuruwada, Visakhapatnam-530048,
6) **Veritas Finance,** Rep by its Proprietor, situated at upstairs of Indus Ind Bank, M.V.P.Double Road, Isukathota, Visakhapatnam-530017.
...Respondents/Creditors

GENERAL NOTICE

The Public are hereby inform that the above petitioner filed a above I.P.No.33/2024 on the file of the Honourable IInd Additional Senior Civil Judge at Visakhapatnam to declare him as insolvent and the matter is posted to **19-09-2024** for hearing, So public are hereby informed that any objection can be raised in the above case before the Honourable court on **19-09-2024** either in person or through an Advocate **at 10:30 AM.**

(By order of the Honourable Court)
P.V.DIWAKAR PATNAIK,
Advocate
AP BAR 2428/1994 Plot No-192, Sector-3, M.V.P.Colony, Visakhapatnam. 76759 55117

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.602/2022

Between:
INDIAN BANK, Seethammapeta Branch, Visakhapatnam, Rep., by its Branch Manager ...Plaintiff
And
Sri P. Suresh ...Defendant

SUMMONS

To,
The Defendant:
Sri P. Suresh, S/o. not known, Hindu, age not known but major, R/at D.No.22-75-3, Challakondavari Street, New Victoria Hospital, Visakhapatnam-01.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **20-09-2024** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **20-09-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
G. LAKSHMI RAMBABU,
S. VARALAKSHMI,
Advocates, Visakhapatnam

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.DIST.JUDGE::GUNTUR
M.V.O.P.NO:385/ 2023

Between:
Bhukya Sali Bai..... Petitioner
And
Bade Raju & Others ... Respondents

To,
R-1: Bade Raju, S/o. Danaiah, (Owner of the lorry AP 31 TH 3328) D.No.16-1-11, Bhavana Enclave, Collector Office Road, Visakhapatnam, Visakhapatnam Dist.

పై నెంబరు ఓ.పి.ని పిటీషనరు యాక్సిడెంటులో తనకు తగిలిన దెబ్బలుకు నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:18-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:18-09-2024

కె. శివ ప్రసాద్ ,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
గుంటూరు,సెల్: **9848119447**

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRL. DISTRICT JUDGE) AT KOTHAGUDEM
MATOP No. 161 OF 2023

BETWEEN:
Yaragorla Narasimha Rao
.... Claim Petitioner
AND
Natti Kishore Kumar and 2 others
..... Respondents

NOTICE

To
Natti Kishore Kumar, S/o. Murali, age 35 years, Occ: Driver of Car No.31EJ1986, R/o.Akkaiahapalem, Vishakatpatnam District, A.P., **respondent No.1 herein..**

Please take the notice that the above case is posted for respondent No.1 of your appearance on 11-09-2024 at about 10.30 AM. As such, you should appear in person or through an advocate, if fails is appear before the Hon'ble Court the matter will be decided exparte.

By order of the court.
Date: -08-2024
Kothagudem
IMMADI RAVI,
Advocate for Petitioner
Kothagudem

పిల్లలపై శారీరక దండన మానవహక్కుల ఉల్లంఘనే...



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న గొండు సీతారాం

ప్రజాశక్తి-వేపగుంట: రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అన్ని యాజమాన్యాల పాఠశాలలు, కళాశాలల్లో పిల్లలపై శారీరక, మానసిక దండనలు బాలల హక్కుల ఉల్లంఘనేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, జిల్లా విద్యాశాఖలు సంయుక్తంగా అన్ని యాజమాన్యాల ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపళ్ళ పాత్రపై మంగళవారం వేపగుంటలోని బాలాజీ హైఫీల్డ్ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థులపై శారీరక దాడులు, దండనలు రూపుమాపేందుకు గ్రామస్థాయి నుంచే అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలలపై లైంగిక దాడుల నిర్మూలన, మంచి, చెడు స్పర్శలపై పిల్లల్లో అవగాహన, ఆడపిల్లల ఋతు స్రావం సమయంలో మానసిక ఒత్తిడి కలగకుండా ఆరోగ్య సూత్రాలు అమలు, బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమాలు, పిల్లలు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా పాఠశాలల ప్రాంగణాల్లో ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు, వాటి పరిశీలనకు ప్రత్యేక దృష్టిపై నిర్విరామంగా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. దండనలతో డ్రాపౌట్లు పెరుగుతున్నాయన్నారు.

జి.డేవిడ్ రాజు, ఉమారాజు మాట్లాడుతూ, అన్ని పాఠశాలల్లో బాలల హక్కులు, వారి పరిరక్షణ, సమస్యలపై అవగాహన, నిపుణులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తే చక్కని పిల్లల సమాజాన్ని చూడగలమన్నారు. ఈ కార్యక్రమంలో గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఖలీషా బేగం, పెందుర్తి ఎంఇఒ తాళ్లూరి మధుమూర్తి, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.నీలవేణి, బాలాజీ హైఫీల్డ్ స్కూల్ ప్రతినిధి మేకా మదనమాల, చైల్డ్ సైకాలజిస్ట్ మంత్రి వంశీ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

ప్రజాశక్తి-సీతమ్మధార : అంధత్వ నివారణా సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ వి.మీనాక్షి ఆధ్వర్యాన మంగళవారం అక్కయ్యపాలెంలోని జ్ఞానినికేతన్ హైస్కూల్‌లో నేత్ర దానం ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది, పారా మెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్లు ఆర్.సురేష్, కె.అనిత అవగాహన కల్పించారు. నేత్ర దానం ఆవశ్యకతపై కరపత్రాలు పంపిణీ చేశారు. నేత్ర దానం ఆవశ్యకతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి పక్షోత్సవాల ముగింపులో మెరిట్ సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞానినికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ సునీత, హెడ్ మాస్టర్ పి.సురేష్‌కుమార్, గణేష్ పాల్గొన్నారు.

వరదల నియంత్రణకు శాశ్వత చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-మాధవధార : వరదల నియంత్రణకు ప్రభుత్వాలు శాశ్వత చర్యలు తీసుకుంటేనే నగరాలు జీవకళను సంతరించుకుంటాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఒబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు సృష్టిస్తున్న బీభత్సం ఊహకు అందనంతగా ఉందని, కొన్ని ప్రాంతాలు తీవ్ర విధ్వంసాన్ని చూశాయని ఆవేదన వ్యక్తంచేశారు. విచ్చలవిడి ప్రకృతి విధ్వంసం, పర్యావరణ సమతుల్యం కాపాడటంపై పాలకులు దృష్టి నిలపాలని కోరారు. నీటి వనరుల నిర్వహణలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. లండన్, న్యూయార్క్, సిడ్నీ, బెర్లిన్ వంటి ఎన్నో నగరాలు నదుల పక్కనే ఉన్నా వరదల కారణంగా అక్కడ నీరు పొంగినట్లు ఎన్నడూ వినలేదని తెలిపారు. నగర విపత్తుల నిర్వహణ కమిటీ 2015లో నిర్దిష్ట సూచనలను ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదని ఆరోపించారు. జల వనరుల ఆక్రమణల తొలగింపు, మురుగునీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు.

'ప్రొఫెసర్ శాంతమ్మకు పద్మ అవార్డు ప్రదానం చేయాలి'

ప్రజాశక్తి -మధురవాడ : 95 సంవత్సరాల వయసులోనూ విద్యా బోధన చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ లేదా పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేయాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 5వ తేదీన గురుపూజోత్సవం సందర్భంగా తెలుగుశక్తి ఆధ్వర్యాన ముగ్గురు గురువులను సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ద్వారా ఆవిష్కరింపజేశారు.

విలీనంతో అభివృద్ధి వేగవంతం : గంటా

ప్రజాశక్తి -భీమునిపట్నం : విశాఖ నగరానికి ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలు జివిఎంసిలో విలీనం కావడం ద్వారా వాటి అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల విలీన ప్రతిపాదనపై భీమిలిలోని క్యాంప్ కార్యాలయంలో ఆయా ప్రాంతాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత సంబంధిత ప్రాంతాలన్నీ శరవేగంగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు. అందులో భాగంగానే భీమిలిలోని మూడు ప్రధాన రోడ్లను విస్తరించనున్నట్లు వివరించారు.

రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లను ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలను ఆయా కార్పొరేషన్లలో విలీనం చేయాలన్నది ప్రభుత్వ విధాన పర నిర్ణయమని, ఇది ఒక్క జివిఎంసికే పరిమితం కాదని స్పష్టం చేశారు. విలీన ప్రతిపాదనతో భీమిలిలోని 16 గ్రామ పంచాయతీలు,


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

పద్మనాభం మండలంలోని 22, ఆనందపురం మండలంలోని 26 పంచాయతీలు జివిఎంసిలో భాగం కానున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి భీమిలి రూరల్ మండల అధ్యక్షులు డిఎఎన్.రాజు, జెడ్‌పిటిసి గాడు వెంకటప్పడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మాజీ ఎంపిపి గోపీబాబు, నాయకులు బిఆర్‌బి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీనివాసరావు పెద్దకర్మ


శ్రీనివాసరావు (ఫైల్)

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం బోని గ్రామానికి చెందిన కనకల శ్రీనివాసరావు (35) గత నెల 24న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బుధవారం బోని గ్రామంలో కుటుంబ సభ్యులు పెద్దకర్మ నిర్వహిస్తున్నారు. కనకల సీతారాం, రమణమ్మ దంపతుల కుమారుడైన శ్రీనివాసరావుకు సోదరీమణులు లక్ష్మి, అప్పలకొండ ఉన్నారు. ఉద్యోగంలో చేరి ఆదుకుంటాడన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ కుటుంబం రోదిస్తోంది. 11 నెలల క్రితమే వైజాగ్ యాక్సిస్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం పొందాడు. శ్రీనివాసరావు సోదరి అప్పలకొండ బోని గ్రామ సర్పంచ్‌గా పనిచేస్తున్నారు

గ్రామంలో పెద్దకర్మ ఏర్పాట్లు

బోని గ్రామంలో బుధవారం పెద్దకర్మ నిర్వహించేందుకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. సర్పంచ్ బోని అప్పలకొండ భర్త మాజీ ఆర్మీ ఉద్యోగి, జియో డిస్ట్రిబ్యూటర్ బోని సన్యాసినాయుడు మాట్లాడుతూ, తన బావమరిది శ్రీనివాసరావు అన్ని పనులలో చలాకీగా ఉండేవాడని, తన భార్య అప్పలకొండ సర్పంచ్ ఎన్నికలలో పోటీచేసినప్పుడు చురుకుగా పాల్గొన్నాడని తెలిపారు. భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, సోదరుడు బోని సన్యాసినాయుడు ఈ పెద్దకర్మ ఏర్పాట్లు చురుగ్గా చేస్తున్నారు.

సాంబమూర్తి సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి- ఆనందపురం : ఉద్యోగ విరమణ చేసిన ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి సేవలు స్ఫూర్తిదాయకం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు అన్నారు. ఆనందపురం మండల పరిషత్ కార్యాలయం అతిథిగృహంలో మంగళవారం సాంబమూర్తికి సన్మానసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిఎంఅండ్ హెచ్ఒ హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య రంగంలో సీనియర్ల సేవలు ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులకు మార్గ నిర్దేశం కావాలన్నారు. సీనియర్ల పనితీరును గమనించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమావతి మాట్లాడుతూ, సాంబమూర్తి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సమత, డాక్టర్ అప్పారావు, డాక్టర్ జగదీష్, వైద్య అధికారులు డాక్టర్ ఎం.గంగునాయుడు, డాక్టర్ షహనాజ్ సాధియా, డాక్టర్ స్వప్న, డాక్టర్ శోభారాణి, డాక్టర్ కల్యాణి, పారామెడికల్ ఉద్యోగులు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


సాంబమూర్తిని సన్మానిస్తున్న డిఎం అండ్ హెచ్ఒ తదితరులు

మార్పు మనతోనే మొదలవ్వాలి : ఎంపీ శ్రీభరత్

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : సమాజాన్ని మార్చాలంటే మార్పు ముందుగా మనతోనే మొదలవ్వాలని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమంలో భాగంగా 1000 మొక్కలు ఒకే సారి నాటే కార్యక్రమానికి ఎంపీ శ్రీభరత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని డ్రగ్ ఫ్రీ, ర్యాగింగ్ ఫ్రీ, ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్‌గా, గ్రీన్ క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు ఏయు వీసీ ఆచార్య జి.శశిభూషణరావు చేస్తున్న ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మానసిక ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ఆరోగ్యకరమైన మార్గాలను ఎన్నుకోవాలన్నారు. తద్వారా మంచి జీవితం వైపు అడుగులు వేయడం సాధ్యపడుతుందని తెలిపారు. విశ్వ విద్యాలయాలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషిచేస్తున్నారని చెప్పారు. విద్యాలయాలు రాజకీయాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ఆంధ్ర విశ్వ విద్యాలయం ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విద్యార్థుల నిర్వహించిన గ్రీన్ ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ఎంపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య జిశశిభూషణరావు, రెక్టార్ ఆచార్య ఎన్.కిశోర్‌బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇఎన్.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల శానిటేషన్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-సీతమ్మధార : బకాయి ఉన్న ఆరు నెలల జీతాలు తక్షణమే చెల్లించాలని, 549 జిఒ ప్రకారం కాంట్రాక్టు వర్కర్లకు కనీస వేతనం రూ.16 వేలు, సెక్యూరిటీ గార్డులకు జిఒ 43 ప్రకారం రూ. 12,688 చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలో పని చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లు మంగళవారం జెసిఎల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యాన చేపట్టిన ధర్నానుద్దేశించి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడోట ప్రకాష్ మాట్లాడుతూ, పెరిగిన జీతాలు, పిఎఫ్ డబ్బులు, ఇఎస్ఐ కార్డులను కాంట్రాక్టర్లు చేత ఇప్పించకుండా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపల్స్, డిసిహెచ్ఎస్‌లు వెట్టిచాకిరీ చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత వైసిపి ప్రభుత్వం కాంట్రాక్టు వ్యవస్థలను దళారుల చేతిలో పెట్టేసిందని తెలిపారు. రోడ్డెక్కి ధర్నాలు చేస్తే తప్ప జీతాలు వేయడంలేదన్నారు.

ఎఐటియుసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ బుగత అశోక్ మాట్లాడుతూ, కాంట్రాక్టర్లు మారిన తర్వాత సుమారు 38 నెలల నుంచి పిఎఫ్ ఎంత జమ అవుతుందో, ఇఎస్ఐ ఎంత కటింగ్ చేస్తున్నారో తెలియజేయకుండా నాటకాలాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలకులు వెంటనే కలుగజేసుకొని కాంట్రాక్ట్ వర్కర్లను ఆప్కాస్‌లో చేర్చి ప్రతి నెలా జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు ఆంధ్రప్రదేశ్ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌విఎస్.కుమార్, కొన లక్షణ, విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పర్యటన

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని దాకమర్రి, సింగనబంద గ్రామాల్లో వరి పంట పొలాలను వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తల బృందం మంగళవారం పర్యటించింది. ప్రకృతి వ్యవసాయంలో సాగు చేస్తున్న వరి పొలాలను కూడా సందర్శించారు. వరిలో ఉడిచిన 25 రోజులకు 25 కిలోలు యూరియా, 15 కిలోల పొటాష్ తప్పనిసరిగా వేసుకోవాలని రైతులకు సూచించారు. వరిలో ఆకుముడత తెగులు ఉధృతమైతే నివారణకు ఎసి ఫేట్ 1.5 గ్రాములు, కార్టాప్ హైడ్రో క్లోరైడ్ రెండు గ్రాములు లీటరు నీటిలో కలిపి 200 లీటర్ల ద్రావణాన్ని ఎకరాకు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. వరిలో పొడ తెగులు లక్షణాలు కనిపిస్తే హెక్సాకొనజాల్ 400 మిల్లీ లీటర్లు లేదా ప్రొపికోనోజోల్ 200 మిల్లీ లీటర్ల ద్రావణం ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని కోరారు.

అనంతరం గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై రైతులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. వ్యవసాయ శాఖ, శాస్త్ర వేత్తల బృందంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, భీమిలి సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.విజయప్రసాద్, ఉపసంచాలకులు చదువుల సుబ్రహ్మణ్యం, హరికృష్ణ, ఎఒలు బి.శివకోమలి, సురేష్, అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం కీటక శాస్త్ర విభాగం శాస్త్రవేత్త డాక్టర్ విశాలలక్ష్మి, డాక్టర్ శిరీష తదితరులు ఉన్నారు.

ఐక్యంగా ముందుకు సాగుదాం

- పోరాటాలతో హక్కులు సాధిద్దాం
- ఎఐటియుసి జాతీయ అధ్యక్షులు రమేంద్ర కుమార్

ప్రజాశక్తి-ఉక్కునగరం : ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణ కోసం ఎఐటియుసి నిబద్ధతతో పనిచేస్తోందని, అన్ని యూనియన్లతో ఐక్యంగా ముందుకు సాగుదామని ఎఐటియుసి జాతీయ అధ్యక్షులు రమేంద్ర కుమార్ పేర్కొన్నారు. ఉక్కునగరంలోని గురజాడ కళాక్షేత్రంలో ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు జరిగిన యూనియన్ జాతీయ జనరల్ కౌన్సిల్ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ విషయంలో మన యూనియన్ సమగ్ర కార్యాచరణతో ముందుకు వెళుతుందని, కార్మిక వర్గం భయపడవద్దని భరోసా ఇచ్చారు. కాల గమనంలో వచ్చే మార్పులను, సవాళ్లను యూనియన్‌కు ఎదుర్కొనే శక్తి శ్రామికులేనని చెప్పారు. శ్రామిక బలంతో మన భవిష్యత్తు కార్యాచరణ ముందు తరాలకు దిశా నిర్దేశంగా ఉండబోతుందని భరోసా ఇచ్చారు. కదన రంగంలో పోరాటాల కదం తొక్కడానికి మనం సంసిద్ధులుగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్య నిర్వహణ లోపభూయిష్టంగా మారిందన్నారు. ఉద్యోగులకు సకాలంలో జీత భత్యాలు అందక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాలు విశ్లేషించారు. ముగింపు సభలో ఎఐటియుసి



ఎఐటియుసి జాతీయ సమితి సమావేశాల ముగింపు సభలో మాట్లాడుతున్న రమేంద్రకుమార్

జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ .రవీంద్రనాథ్, జి.ఓబులేసు, ఉప ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, కోశాధికారి బివివి కొండలరావు, నాయకులు జిఎస్‌జె అచ్యుతరావు, డాక్టర్ బి.వెంకటరావు, కె.సత్యాంజనేయ, కెఎస్‌ఎన్.రావు, జె.రామకృష్ణ, ఎ.మసేన్ రావు, కె.రాజబాబు, తాండ్ర కనకరాజు, డొక్కా నర్సింగరావు, టిఎస్ఎన్, ఎ.శివరామకృష్ణ, ఎస్.మోహన్‌బాబు, జి.ఆనంద్, డి.దేముడు, చీకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సుజాత

మహిళల ఆరోగ్య సమస్యలపై అవగాహన

ప్రజాశక్తి-మాధవధార : బొట్ట నర్సింగరావు ఫౌండేషన్ ఆధ్వర్యాన బాలికల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో మహిళల ఆరోగ్య సమస్యలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ నిర్మల మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్య సమస్యలపై జాగ్రత్తలు వహించాలన్నారు. నేటి ఆహారపు అలవాట్ల వల్ల మహిళలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. చదువుతోపాటు నిత్యం వ్యాయామం చేయటం, మంచి ఆహారం తీసుకోవడం అలవాట్లను నేర్చుకోవాలని సూచించారు.

బిఎన్ఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల గురించి మహిళా సంఘం నాయకులు సుజాత వివరించారు. పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, అప్రెంటిస్ కోచింగ్, విద్యార్థులకు వివిధ కోర్సులను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, త్రినాథస్వామి, కృష్ణారావు మాస్టర్, రమణబాబు, బుజ్జి, రామారావు, ఐటిఐ ప్రిన్సిపల్ రమణ, ట్రైనింగ్ అధికారి కృష్ణశ్రీ తదితరులు పాల్గొన్నారు,

విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో ఇపిడిసిఎల్ సిఎమ్‌డి

ప్రజాశక్తి-సీతమ్మధార : భారీ వర్షాలు, వరదల ప్రభావంతో ముంపునకు గురైన విజయవాడ పరిసర జిల్లాలైన కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో అస్తవ్యస్థమైన విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్ ఇమ్మడి తన సిబ్బందితో కలిసి విజయవాడ చేరుకున్నారు. సంస్థ మంగళవారం విడుదలచేసిన ప్రకటనలో వివరాలిలావున్నాయి... చీఫ్ ఇంజినీర్ నుంచి అసిస్టెంట్ ఇంజినీర్ వరకు, లైన్ స్టాఫ్ మొత్తం 600 మంది 64 బృందాలుగా ఏర్పడి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు పేర్కొంది. విజయవాడ వెళ్లిన సిఎమ్‌డి పృథ్వీతేజ్ ముందుగా తూళ్లూరు తదితర ప్రాంతాల్లోని సిబ్బందితో సమీక్షలు, సర్వేలు నిర్వహించి, హరిశ్చంద్రపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని పరిశీలించి నాటు పడవల సాయంతో అక్కడికక్కడే సరఫరా పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. తెనాలి డివిజన్‌లోని కొల్లూరు సెక్షన్‌లో రాత్రిపూట పర్యటించి వరదల కారణంగా ఏపురులంక, జువ్వలపాలెం సబ్‌స్టేషన్ల పరిధిలోని ముంపునకు గురైన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే చర్యలు చేపట్టారు. పనులను సిఎమ్‌డి పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగిన విధంగా మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. యుద్ధప్రాతిపదిక పనులు జరిగేలా సిఎమ్‌డి సహాయ సహకారాలు అందిస్తున్నారు.


విద్యుత్ సహాయ చర్యల్లో ఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్

పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-సీతమ్మధార : అనకాపల్లి జిల్లాలో ఆగస్టు 30 నుంచి ఈ నెల 1వ తేదీ వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్- 2024లో పతకాలు సాధించిన విద్యార్థులను లంకపల్లి బుల్లయ్య డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ అభినందించారు. పురుషుల విభాగంలో కళాశాలలో బిఎ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎం.తరుణ్ 81 కిలోల విభాగంలో, స్నాచ్‌లో 130 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 161 కిలోలు ఎత్తి బంగారు పతకాన్ని, స్ట్రాంగ్ బాయ్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడని మధుకుమార్ తెలిపారు. మహిళల విభాగంలో బిఎ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎన్.కుముందుని పట్నాయక్ 87 కిలోల పైవిభాగంలో కాంస్య పతకాన్ని సాధించినట్లు పేర్కొన్నారు. అభినందన కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జిఎస్‌కె.చక్రవర్తి, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ఎస్ లక్ష్మణ రెడ్డి పాల్గొన్నారు.

సేవా భావమే లక్ష్యం కావాలి : ఎంపీ శ్రీభరత్



యంగ్ ఇండియన్స్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్

ప్రజాశక్తి-మధురవాడ : ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులోను ఉండదని, చట్ట సభలకు ఎన్నికయ్యే ప్రజాప్రతినిధులకు సేవా భావమే లక్ష్యంగా ఉండాలని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) అనుబంధ యువజన విభాగం యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యాన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం యంగ్ ఇండియన్స్ పార్లమెంట్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీభరత్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే యువత చట్ట సభలు, ముఖ్యంగా పార్లమెంట్ పనిచేసే విధి, విధానాలు, సభ్యులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల బాధ్యతలు అవగాహన చేసుకోవాలని సూచించారు. చట్టసభలకు ప్రతినిధులను ఎన్నుకునే సమయంలో సహితం జాగరూకతతో వ్యవహరించాలన్నారు. దేశం అర్థవంతమైన అభివృద్ధి వైపు ప్రయాణించాలంటే సరైన ఆలోచన విధానం గల ప్రజలు వారు ఎన్నుకునే ప్రజాప్రతినిధుల ద్వారా మాత్రమే సాధ్యపడుతోందని చెప్పారు. యువత నిరంతర విద్యార్థిగా, కొత్త అంశాలను నేర్చుకునేవారిగా ఉండాలని, మంచి సహచరులు ఉంటే ఆలోచనలు సరైన మార్గంలో ఉంటాయన్నారు. రోల్‌మోడల్‌గా ఉండాలనుకునే వారిపై బాధ్యతలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రావడం వల్ల తాను పార్లమెంట్‌లో అడుగు పెట్టడానికి కారణమైందని శ్రీభరత్ పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరి నుంచీ ఎంతోకొంత నేర్చుకోవచ్చని తాను విశ్వసిస్తానని చెప్పారు. కొత్తవారిని కలవడం, ఆలోచనలను పంచుకోవడం తనకు నిత్యం ప్రేరణగా ఉపయోగపడతాయని తెలిపారు.

యంగ్ ఇండియన్స్ జాతీయ అధ్యక్షుడు దర్శన్ ముతా యువతకు నాయకత్వ లక్షణాలు, పరిపాలన అంశాలపై అవగాహన కల్పించారు. విశాఖ శాఖ అధ్యక్షుడు హర్షనందన్, డాక్టర్ బి.శ్రావణి, సదఫ్ మెహిది తదితరులు యువతకు దిశానిర్దేశం చేశారు. దేశ ప్రగతిలో యువ నాయకత్వం అవసరాన్ని, యువత బాధ్యతలను, ఆలోచన విధానాలను ఏ విధంగా మార్పు చేసుకోవాలో వివరించారు. నగరంలోని వివిధ కళాశాలల నుంచి యువతీయువకులు హాజరయ్యారు. యువత అడిగిన పలు ప్రశ్నలకు శ్రీభరత్ సమాధానమిచ్చారు.


విఎంఆర్‌డిఎ కమిషనర్‌ను కలిసిన జియ్యాని శ్రీధర్

విఎంఆర్‌డిఎ కమిషనర్‌తో జియ్యాని భేటీ

ప్రజాశక్తి-వేపగుంట : విఎంఆర్‌డిఎ మెట్రో పాలిటన్ కమిషనర్ కెఎస్.విశ్వనాధన్‌ను జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. చిరు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రధానమైన సమస్యలపై చర్చించినట్లు శ్రీధర్ తెలిపారు.


గీతంలో సిద్ధం చేస్తున్న ఆహార పొట్లాలు

వరద బాధితులకు గీతం నుంచి ఆహారం

ప్రజాశక్తి-మధురవాడ : వరద బాధితులైన విజయవాడ ప్రజలకు అండగా నిలవాలని గీతం అధ్యక్షుడు, విశాఖ ఎంపీ ఎమ్.శ్రీభరత్ సూచనల మేరకు గీతం విశ్వవిద్యాలయం తొలివిడతగా 50 వేల మందికి ఆహారం పంపిణీ చేపట్టినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. బాధిత ప్రజలను ఆదుకోవడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన వంతు సహాయం అందిస్తోందని పేర్కొన్నారు. అవసరమైతే మరిన్ని భోజనం ప్యాకెట్లు సరఫరా చేస్తామని తెలిపారు. ఈ అపత్కాల సమయంలో మానవతా దృక్పథంతో ప్రజలకు అండగా నిలవాలని, చేతనైన మేర సహాయాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ ముందుకురావాలని ఈ సందర్భంగా శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు.

సింహాచలం మాస్టారుకు ఘన సన్మానం

ప్రజాశక్తి -భీమునిపట్నం : గ్రేడ్ 2 గెజిటెడ్ హెడ్ మాస్టర్‌గా గత నెల 31న ఉద్యోగ విరమణ పొందిన చెట్టి సింహాచలం మాస్టారు, సతీమణి ముత్యాలమ్మ (లత)ను జివిఎంసి మూడో వార్డు ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. సింహాచలం మాస్టారు తమకు ఎల్లవేళలా ఆదర్శనీయులని, మార్గదర్శకులని కొనియాడుతూ ఉపాధ్యాయులంతా కలిసి బంగారు ఉంగరాన్ని బహూకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సత్కరించిన వారిలో ఎంఇఒ ఎం.శివరాణి, ఉపాధ్యాయులు నయీముద్దీన్, ఎ.శ్రీనివాస్, మరగడ రామకృష్ణ, సిహెచ్.అశోక్, కెటివి.లక్ష్మి, రవికుమార్, రిటైర్డ్ టీచర్ సుజాత కుమారి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం లక్ష్మి, పద్మ, ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు, వ్యవస్థాపక అధ్యక్షులు కెఎస్‌ఆర్.కృష్ణారావు ఉన్నారు. కార్యక్రమంలో సింహాచలం మాస్టారు కుమార్తె ప్రియాంక, చిన్న కుమారుడు అశోక్ చక్రవర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.



సింహాచలం మాస్టారు దంపతుల సన్మానంలో ఉపాధ్యాయులు

గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటుకు కట్టబెట్టే కుట్రలను తిప్పికొట్టాలి

- రైతులను, ప్రజలను మోసగిస్తున్న ఎంపి సిఎం.రమేష్

- ఎపి రైతు సంఘం జిల్లా నేతలు అప్పారావు, అప్పలరాజు

ప్రజాశక్తి -అనకాపల్లి

గోవాడ సహకార చక్కెర కర్మాగారాన్ని ఆధునికీకరించి, క్రషింగ్ సామర్ధ్యాన్ని, మద్దతు ధర, ప్రోత్సాహక ధర పెంచి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం, అందుకు విరుద్ధంగా నేడు ఇథనాల్ తయారీ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలనే కుట్రలు చేస్తుందని, దీనిని రైతాంగం తిప్పికొట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు స్థానిక కార్మిక కర్షక నిలయంలో మంగళవారం జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్రి అప్పారావు, ఎం.అప్పలరాజు మాట్లాడారు. ఇథనాల్ తయారీపై మాడుగుల, చోడవరం ఎమ్మెల్యేలతో సమావేశమై నిర్ణయం తీసుకుంటామని అనకాపల్లి ఎంపీ సిఎం.రమేష్ ప్రకటించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. సహకార చక్కెర ఫ్యాక్టరీ రైతులే షేర్ హోల్డర్లు అని, వారి భాగస్వామ్యం లేకుండా ప్రజా ప్రతినిధులతో నిర్ణయం తీసుకుంటామని చెప్పడం రైతులను మోసం చేయడమే అవుతుందన్నారు. ఫ్యాక్టరీ మనుగడను దెబ్బతియ్యాలనుకుంటే రైతులను సమీకరించి పోరాటాలతో అడ్డుకుంటామని హెచ్చరించారు.

క్రషింగ్ నిలిపివేసిన జిల్లాలోని ఏటికొప్పాక, తుమ్మపాల, తాండవ సుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరణ చేయడంపై మాట్లాడకుండా క్రషింగ్ జరుగుతున్న గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో ఇథనాల్ తయారీ అంశాన్ని తీసుకొచ్చి రైతులు, ప్రజల దృష్టిని మళ్ళించే ప్రయత్నాలను ఇప్పటికైనా ఎంపీ సీఎం రమేష్ మానుకోవాలని హితవుపలికారు. రైతుల కష్ట సుఖాలు, వారి వాస్తవ బాధలు తెలియని పారిశ్రామిక వేత్త సిఎం రమేష్ ఇథనాల్ తయారీపై ప్రభుత్వం ఇచ్చే భారీ సబ్సిడీని ఉపయోగించుకొని తన చేతుల్లోకి పరిశ్రమ ఆస్తులను తీసుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తుందని పేర్కొన్నారు. సిఎం రమేష్ ప్రయోజనాల కోసం స్థానిక ఎమ్మెల్యేలు రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టవద్దని హితవు పలికారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతియ్యాలని చూస్తే అడుగడుగునా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏటికొప్పాక, తాండవ, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని, గోవాడ ఫ్యాక్టరీని ఆధునికీకరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు జి.నాయనబాబు, ఎస్‌వి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు

శారదా నదిలో రైతు గల్లంతు

ప్రజాశక్తి-చోడవరం

మండలంలోని గౌరీపట్నం గ్రామానికి చెందిన ఆకుల నాగరాజు అనే రైతు శారద నదిలో నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాడు. నాగరాజు మంగళవారం మధ్యాహ్నం ఏటి అవతల ఉన్న కళ్ళలకు వెళ్లేందుకు పంచాయతీ భవనం వద్ద ఉన్న దారి గుండా నదిలోకి దిగాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో నాగరాజు కొట్టుకుపోయాడు. గ్రామస్తులు గాలించినా ఆయన ఆచూకీ కనబడలేదు.



నాగరాజు (ఫైల్‌ఫొటో)



పట్టుబడిన గంజాయితో పోలీసులు

25 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి -అనకాపల్లి

అక్రమ గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు నిందితుల నుంచి సుమారు లక్ష 25 వేల రూపాయల విలువ చేస్తే 25 కిలోల గంజాయినిఅనకాపల్లి పట్టణ పోలీసులు పట్టుకున్నారు. పట్టణ సీఐ విజయ్ కుమార్ అందించిన వివరాల ప్రకారం... ఢిల్లీకి చెందిన మహమ్మద్ పర్వీజ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహమ్మద్ గఫ్రాన్ సోమవారం పాడేరు నుండి చోడవరం మీదుగా అనకాపల్లి వైపుగా హెచ్‌పి 37హెచ్ 1796 నెంబర్ గల కారులో వస్తున్నారు. పట్టణ ఎస్సై సత్యనారాయణ తమ సిబ్బందితో అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామ శివారు మూన్ లైట్ దాబా ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్డు వద్ద కారును ఆపి తనిఖీ చేశారు. సుమారు 25 కిలోల గంజాయిని వారి కారు డిక్కీలో గుట్టుగా దాచి తరలిస్తున్నట్లు గుర్తించారు. గంజాయిని, 250 రూపాయల నగదును, 5 సెల్ఫోన్లను, గంజాయి అక్రమ రవాణా చేస్తున్న కారును స్వాధీన పరుచుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. పట్టణ సీఐ టీవీ విజయ్ కుమార్ కేసు నమోదు చేసి గంజాయి అక్రమ రవాణాలో పట్టుబడిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.



ఎంవిఆర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఎంవిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు పున:ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తన చారిటుబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలను తిరిగి ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం అనకాపల్లి నర్సింగరావుపేటలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమానికి భారీ విరాళం అందజేశారు. ఇందులో ముత్యాల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన్ను శ్రీకృష్ణ కమిటీ సభ్యులు శాలువా కప్పి షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోన నాగరాజు, కోన సింహాచలం, ప్రసాదుల సత్యనారాయణ రాజు, పల్లా నాగేశ్వరరావు, ఎంవిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

పేదలు, కార్మికుల పక్షపాతి ప్రజాశక్తి

వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన వైసిపి జిల్లా అధ్యక్షులు ప్రసాద్



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న బొడ్డేడ ప్రసాద్ తదితరులు

ప్రజాశక్తి -మునగపాక

ప్రజాశక్తి దిన పత్రిక పేదలు కార్మిక వర్గ పక్షపాతిగా ఉంటూ ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలుస్తోందని వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను బొడ్డేడ ప్రసాద్ మంగళవారం స్థానిక మెయిన్ రోడ్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాసి ప్రజా సమస్యలపై నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురించడంలో ప్రజాశక్తి పత్రిక కీలక భూమిక పోషిస్తుందని చెప్పారు. నేటి ప్రజలకు ఈ పత్రిక అవసరం ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ, సర్పంచ్ దిమ్మల అప్పారావు, మాజీ జడ్పిటిసి మల్ల సంజీవరావు, భీశెట్టి గంగ అప్పలనాయుడు, కోనపల్లి రామ్మోహన్రావు, కాండ్రేగుల జగన్, ఆడారి కాశీ బాబు, శరగడం జగన్నాథరావు, ప్రజాశక్తి అనకాపల్లి జిల్లా సర్క్యులేషన్ ఇంచార్జ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లలో పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు



హోటల్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు

మండలంలో ఉన్న భోజన, టిఫిన్ హోటళ్లలో పరిశుభ్రత పాటించాలని అధికారులు యజమానులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో ఎస్.అప్పలరాజు, డిప్యూటీ తహశీల్దారు రమేష్‌బాబు, ఐసిడిఎస్ సిడిపిఓ మంగతాయారు ఉమ్మడిగా హోటళ్లను, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. వంటలు చేసే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ పదార్థాలను హోటళ్లలో ఉంచవద్దని సూచించారు. తరచూ తనిఖీలు నిర్వహిస్తామని, ఎక్కడైనా నిల్వ పదార్థాలు ఉన్నట్లయితే ఆ హోటల్‌పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వండిన మాంసాహారాన్ని ఫ్రిజ్లో ఉంచినా కేసులు ఉంటాయన్నారు. కె.కోటపాడులోని మూడు అంగన్వాడీ సెంటర్లలో ఉన్న కిచెన్ రూములను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులకు ప్రతిరోజు పరిశుభ్రమైన వేడి పదార్థాలను మాత్రమే అందించాలన్నారు. పిల్లలకు ఏమైనా జ్వరాలు వచ్చినట్లయితే వెంటనే ఆసుపత్రి సిబ్బందికి తెలియపరచాలని కోరారు.

ఇల్లు కూల్చివేతపై విచారణ

ప్రజాశక్తి-చోడవరం : స్థానిక వినాయకుడి గుడి ఎదురుగా మెయిన్ రోడ్‌లో ఉన్న ఎ.నాగలక్ష్మి ఇల్లు కూల్చివేత ఘటనపై డిపిఎల్‌వో ఎఎస్ఎస్ఎన్.మూర్తి మంగళవారం విచారణ చేపట్టారు. పంచాయితీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఈవో నారాయణరావుతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థలానికి సంబంధించి తమ పత్రాలను చూపించాలని బాధితులను అడిగారు. స్థానిక బిజెపి కార్యకర్త అయిన నాగలక్ష్మి ఎంపీ సీఎం రమేష్‌కు ఫిర్యాదు చేయడంతో అధికారులు విచారణకు వచ్చారని బిజెపి నాయకులు కామేశ్వరరావు తెలిపారు.

హత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి

ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది నిరసనలు

ప్రజాశక్తి-మునగపాక

కోల్‌కతా ఆర్‌జి కార్ ప్రభుత్వ ఆసుపత్రిలో పిజి వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన మంగళవారం ఆశా కార్యకర్తలు ధర్నాలు నిర్వహించారు. మునగపాక పీహెచ్సీ ఆవరణలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈ.పార్వతి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ కేసును పక్కదారి పట్టించడం కోసం కుటీల పన్నాగం పన్నుతోందని విమర్శించారు. న్యాయం చేయమని అడుగుతున్న విద్యార్థి సంఘాల నేతలపై బెంగాల్ ప్రభుత్వం దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. పసివాళ్ళ నుండి ముదిసలి వాళ్ల వరకు ఆడవారికి దేశంలో రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులు నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని 2013లో సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ, ప్రభుత్వాలు వాటిని అమలు చేయడం లేదన్నారు. హెల్త్ డిపార్ట్మెంట్‌లో పనిచేసే వారికి రక్షణ కల్పించాలని, ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేయాలని, లైంగిక వేధింపుల నిరోధక కమిటీలను వేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, కుమారి, మద్దాల జై పద్మ, ఆదిలక్ష్మి, ఉమా, నాగలక్ష్మి, హేమ, శివలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



మునగపాకలో నినాదాలు చేస్తున్న ఆశాలు, వైద్య సిబ్బంది



పరవాడలో నిరసన తెలుపుతున్న ఆశాలు

పరవాడ : కోల్‌కతాలో డాక్టర్ మౌమితపై హత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఆశాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కలకత్తా మహా నగరంలో డాక్టర్ మౌమితను అమానవీయంగా జరిగిన హత్యాచార దోషులను రక్షించడానికి ప్రభుత్వాలు ప్రయత్నించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నెల లక్ష్మి, మణి, సన్యాసమ్మ, పెద్ద సంఖ్యలో ఆశాలు పాల్గొన్నారు.

గోకులం షెడ్లపై గందరగోళం



అయోమయంలో రైతులు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

రైతులకు సబ్సిడీపై నిర్మించుకోవడానికి ప్రభుత్వం ప్రకటించిన గోకులం షెడ్లు పథకం గందరగోళంగా తయారైంది. వేలల్లో దరఖాస్తులు రాగా, ఎవరికి ఈ షెడ్లు మంజూరవుతాయయో తెలియని అయోమయ స్థితిలో రైతులు ఉన్నారు. ఉపాధి హామీ నిధులతో పశువులు, గొర్రెలు మేకల పెంపకం, కోళ్ల పెంపకం దారులు గోకులం పథకం కింద షెడ్లు నిర్మాణానికి లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ఇటీవల ప్రకటనలు చేసింది. దీంతో గ్రామాల్లో లబ్ధిదారులు షెడ్ల నిర్మాణానికి ఆసక్తి చూపుతున్నారు. పశువుల షెడ్లు నిర్మాణానికి 90శాతం, గొర్రెలు, మేకలు, కోళ్ల షెడ్ల నిర్మాణానికి 70 శాతం రాయితీని ప్రభుత్వం అందిస్తోంది. ఈ మేరకు 2పశువుల ఉన్న వారు మినీ గోకులం షెడ్లు నిర్మాణానికి రూ.1,15,000కు గాను రైతు వాటాగా 10శాతం అంటే రూ.11,500, నాలుగు పశువులు ఉన్న రైతు రూ.1,85,000కు గాను రూ.18500, 6 పశువులు ఉన్న రైతు షెడ్ నిర్మాణానికి రూ.2,30,000కుగాను రైతు వాటాగా రూ.23,000 చెల్లించాలి. గొర్రెలు మేకల షెడ్లు, కోళ్ల పెంపకం షెడ్ల నిర్మాణానికి లబ్ధిదారుల వాటాగా 30 శాతం చెల్లించాలి.

దీంతో రైతులు షెడ్ నిర్మించే స్థలం యొక్క వివరాలు, ఆధార్ బ్యాంకు వివరాలతో కూడిన జిరాక్స్ కాపీలను పట్టుకొని పశుసంవర్ధక శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. గత నెల రోజులుగా ఈ తంతు కొనసాగుతూనే ఉంది. ఇటీవల గ్రామపంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ గ్రామసభల్లో సైతం వందలాదిమంది లబ్ధిదారులు దరఖాస్తులను అందజేశారు. మండలానికి ఎన్ని షెడ్లు మంజూరయ్యాయో వివరాలు అధికారులు తెలియజేయడం లేదని రైతులు వాపోతున్నారు. మండలంలో సుమారు నాలుగువేల షెడ్లు నిర్మాణానికి రైతుల సిద్ధంగా ఉన్నారు. అయితే అధికారికంగా ఎన్ని షెడ్ల నిర్మాణానికి అనుమతులు వచ్చాయో తెలియక లబ్ధిదారులు గందరగోళంలో ఉన్నారు. అధికారులు ఈ గందరగోళాన్ని పోగొట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు



ఎమ్మెల్యే బండారును కలిసిన టిడిపి నాయకులు

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండలంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే బండారు స్వగ్రామంలో ఆయన్ను మండల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పెండింగ్లో ఉన్న హౌసింగ్ కాలనీ బిల్లులను వెంటనే ఇప్పించే ప్రయత్నం చేయాలని కోరారు. పార్టీ అభివృద్ధికి తామంతా అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, సీనియర్ నాయకులు ఎల్లేటి కరుణాకర్ రావు, గాలి రవికుమార్, గొర్రెల దేవుళ్ళు, పెద్దాడ వెంకటరమణ, పోతల పాత్రునాయుడు, కోమరా బాబురావు, సోమిరెడ్డి గోవింద, సత్తిరాజు, డి.సత్తిబాబు మాస్టారు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.



చేపల దుకాణదారులతో మాట్లాడుతున్న అధికారులు

మాంసం, చేపల దుకాణాలు, టిఫిన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని మొగలిపురం గ్రామంలో ఈఓపిఆర్డి మహేష్ చేపలు, మాంసం దుకాణాలను, టిఫిన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు చేశారు. డస్ట్ బిన్లు ఉపయోగించాలని, వ్యర్థాలను జనసంచారం లేని చోట విడిచి పెట్టాలని, షాపు పరిసర ప్రాంతాలలో శుభ్రత పాటించాలని, వ్యాధులు నియంత్రణ కొరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. దీనికి ముందు ఎస్డబ్ల్యుపిసి షెడ్ వద్ద వర్మీ కంపోస్ట్ పిట్లలో వానపాములు (వర్మి)ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండి అరుణ, వార్డు సభ్యులు అంగటి నానాజీ, పంచాయతీ సెక్రటరీ సంతోషి, సచివాలయం ఉద్యోగులు సాయి, రేష్మ, శివ, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకల్లో తాతయ్యబాబు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలం పెదమదిన గ్రామంలో శ్రీకృష్ణాష్టమి నవరాత్రి మహోత్సవానికి మంగళవారం తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామస్తులు తాతయ్య బాబును సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో బుచ్చయ్యపేట టీడీపీ మండల అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఎంవివి సత్యనారాయణ, మాజీ జెడ్పిటీసీ వియ్యపు అప్పారావు, ఎంపీటీసీ వియ్యపు మరిడిబాబు, నాయకులు, పాల్గొన్నారు.



తాతయ్యబాబును సత్కరిస్తున్న నిర్వాహకులు

అనధికార లేఅవుట్కు అనుమతులు ఇవ్వొద్దు

తహశీల్దారుకు సబ్బవరం గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి-సబ్బవరం

మండల కేంద్రంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ రెవెన్యూ పరిధిలో గల 256/1, 257/1 సర్వే నెంబర్ల భూముల్లో అనధికార లేఅవుట్ను కొంతమంది ఏర్పాటు చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఆ లేఅవుట్కు ప్రభుత్వ అనుమతులు ఇవ్వరాదని సబ్బవరం గ్రామస్తులు స్థానిక ఇన్ఛార్జి తహశీల్దారు ఇంటి వెంకట్కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనధికార లేఅవుట్లను ఆనుకొని సర్వే నెంబరు 233లో 3 ఎకరాల 8 సెంట్లు గెడ్డవాగు, సర్వే నెంబర్ 255లో 9 ఎకరాల 74 సెంట్లు గెడ్డవాగు, సర్వే నెంబర్ 258లో 2 ఎకరాల 35 సెంట్లు గెడ్డవాగు, సర్వే నెంబర్ 259లో 3 ఎకరాల 50 సెంట్లు గెడ్డవాగు, సర్వే నెంబర్ 260లో 10ఎకరాల16సెంట్లు గెడ్డ వాగులు ఉన్నాయని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే సర్వే నెంబర్ 256/1, 257/1 భూముల్లో అనధికార లేఅవుట్ కొంతమంది ఏర్పాటు చేసి అమ్మకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ లేఅవుట్కు అనుమతులు ఇవ్వరాదని, వీఎంఆర్డీఏకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రభుత్వ గెడ్డవాగులను ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించాలని కోరారు. ఈ భూములకు ఎటువంటి కన్వర్షన్కుగాని, నాలా పన్నులకుగాని తహశీల్దారు అనుమతి ఇవ్వకూడదని కోరారు. ఈ విషయమై స్థానిక ఇన్ఛార్జి తహశీల్దారు వెంకట్ను వివరణ కోరగా ప్రభుత్వ గెడ్డవాగులు ఎవరైనా ఆక్రమిస్తే, వాటిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ అనధికార లేఅవుట్కు తహశీల్దారు కార్యాలయం నుంచి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు.

10 నుండి కంప్యూటర్, సాఫ్ట్ స్కిల్స్పై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రముఖ సేవా సంస్థ అనుదీప్ ఫౌండేషన్ సహకారంతో శ్రీగౌరీ గ్రంథాలయంలో ఈ నెల 10 నుంచి కంప్యూటర్ (ఎంఎస్ఆఫీస్, ఎక్సెల్, టైపింగ్), ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, ఇంగ్లీష్, పని ప్రదేశం ప్రవర్తన విషయాలపై ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయం కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ రెండు నెలలు ఉంటుందని, 18 నుంచి 30 సంవత్సరాల వయసున్న యువతీ యువకులు అర్హులని, 60 మందికి మాత్రమే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్లో ఉపాధి అవకాశాల మెరుగుదలకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ అనంతరం వీలైనంత మేరకు అర్హతలను బట్టి ఉపాధి కల్పించడానికి అనుదీప్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఆసక్తి ఉన్న వారు పేర్లను శ్రీగౌరీ గ్రంథాలయంలో నమోదు చేసుకోవాలని, బయోమెట్రిక్ హాజరుతో శిక్షణ ఉంటుందని చెప్పారు. వివరాలకు 9247166511, 7995554318, 9247187355 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని వెంకటరమణ పేర్కొన్నారు.

అక్రమ చేపల పెంపకందారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

ప్రజాశక్తి- దేవరాపల్లి : దేవరాపల్లి మండలంలో ఎటువంటి అనుమతుల్లేకుండా అక్రమంగా చెరువులు తవ్వి చేపలు పెంపకం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని కొత్తపెంట, ములకలాపల్లి, పెదనందిపల్లి, కలిగొట్ల, తారువా, మారేపల్లి తదితర గ్రామాల్లో చేపల చెరువులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరాపల్లి మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా దాదాపు 1500 ఎకరాల్లో అక్రమంగా చేపలు చెరువులు తవ్వి చేపల పెంపకం చేస్తూ విచ్చలవిడిగా వ్యాపారం చేస్తున్నా ప్రభుత్వంగాని, అధికారులుగాని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ చెరువుల్లో చేపలకు మేతగా చనిపోయిన పసుమాంసం, కోళ్ళు, గొర్రెలు, మేకల మాంసం వ్యర్థాలు, పెద్ద పెద్ద హోటళ్ల నుంచి తెచ్చే వ్యర్థాలను వేస్తున్నారని, ఈ చేపలు తినేవారు కేన్సర్ వంటి తీవ్రమైన రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పలు మార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నూతన జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి సారించి ఈ చెరువులను సందర్శించాలని, అక్రమంగా చేపలు పెంపకం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంకన్న కోరారు.

పంట నష్ట పరిహారం చెల్లించాలని ఆందోళన

ప్రజాశక్తి-మునగపాక : పంట నష్టపరిహారాన్ని అందజేసి రైతులను తక్షణమే ఆదుకోవాలని వైకాపా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం వరినారును చేత పట్టుకుని వైసీపీ నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ వారం రోజులుగా కురిసిన వర్షాల కారణంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పంట నిమిత్తం అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతుకు ఈ వర్షాలు చేదు అనుభవాన్ని మిగిల్చాయన్నారు. పంట నీట మునిగిపోయిన రైతులకు రూ.20 వేలు చొప్పున నష్టపరిహారం అందజేయాలని, మరలా పంట వేసుకునేందుకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ వినయ్ కుమార్కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాండ్రేగుల నూకరాజు, మళ్ల సంజీవరావు, దిమ్మల అప్పారావు, బీసెట్టి గంగప్పలనాయుడు, దాసరి అప్పారావు, కాండ్రేగుల జగన్, పెరగడ జగన్నాథరావు, ఆడారి కాశీబాబు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు

నేత్రదానంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- కశింకోట

జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సందర్భంగా నేత్రదానంపై మంగళవారం ర్యాలీ, అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎస్.తిరుపతిరావు మాట్లాడుతూ నేత్రదానం గురించి వైద్య సిబ్బంది, ఆశాలు ఫీల్డ్లో తిరిగినప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మనిషి తాను మరణించిన తర్వాత తన నేత్రాలను దానం చేయడం ద్వారా మరొకరికి చూపు ప్రసాదించిన వారవుతారని చెప్పారు. అందువల్ల అన్ని దానాలు కంటే నేత్రదానం చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలిక్ ఆఫీసర్ ప్రసాద్, సూపర్వైజర్ రామ్మూర్తి, సత్యవతి, విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ ఫణి, పారామెడికల్ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

మల్లంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలో మల్లం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తురకలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సంధ్యారాణి గ్రామంలో గల రోగులకు, పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

తుపాను రక్షిత భవనం శుభ్రం

ప్రజాశక్తి అచ్యుతాపురం

రానున్న అస్నా తుఫాన్ను దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్తలు ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని తంతడి పంచాయతీ వాడపాలెం సముద్ర తీరంలో ఉన్న తుఫాన్ సెంటర్లో క్లీనింగ్ పనులు మంగళవారం చేపట్టారు. తుఫాన్ కారణంగా వాతావరణం అనుకూలించని పరిస్థితులలో గ్రామస్తులు నివాసం ఉండడానికి అనుకూలంగా ఈ షెల్టర్ను శుభ్రపరిచినట్లు సర్పంచ్ చౌడిపల్లి మురళి తెలిపారు.

ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వినతి

ప్రజాశక్తి -అనకాపల్లి

భారీ వర్షాల వలన ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వారి ఆరోగ్యానికి భరోసా కల్పించాలని కోరుతూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ నీరు కలుషితమై ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డాక్టర్ చిన్నియాదవ్, ఆళ్ల ప్రవీణ్ కుమార్, బొబ్బిలి గోవిందరాజులు, ముగడ అప్పారావు, భరణికాన సూరిబాబు, ఉప్పల సాయి, సాయిబాబు పాల్గొన్నారు.

వరద సహాయక చర్యల్లో పాల్గొనేందుకు విజయవాడకు జివిఎంసి బృందం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వరద సహాయక చర్యల్లో పాల్గొనేందుకు జివిఎంసి బృందం విజయవాడకు తనతోపాటూ బయలుదేరినట్లు జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్‌లు తనతో పాటు ఉన్నట్లు పేర్కొన్నారు. మొత్తంగా 1400 మంది పారిశుధ్య కార్మికులు 29 బస్సుల్లో విజయవాడకు వెళ్లినట్లు తెలిపారు.

కార్మికులకు ఇబ్బందులు లేకుండా చూడండి : సిఐటియు

విశాఖ కలెక్టరేట్. : విజయవాడ ప్రాంతంలో వరద సహాయ పనులలో పనిచేసేందుకు వెళ్తున్న మున్సిపల్ వర్కర్లకు భోజనం, వసతి వగైరా ఇబ్బందులు లేకుండా చూడాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి జివిఎంసి కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. గతంలో ప్రకృతి వైపరీత్యాలు, వరదలు సందర్భంగా జివిఎంసి నుంచి తీసుకెళ్లిన కార్మికులను అక్కడ పట్టించుకోలేదని తెలిపారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని నిరసన



ర్యాలీ చేస్తున్న ప్రభుత్వ మద్యం దుకాణ సిబ్బంది

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ నర్సీపట్నంలోని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బంది మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం దుకాణాలు ప్రైవేటీకరణ చేయడం వల్ల తాము ఉపాధి కోల్పోతామన్నారు. నర్సీపట్నం ఎక్సైజ్ పరిధిలో 32 మద్యం దుకాణాలు ఉండగా, అందులో 130 మంది సిబ్బంది పని చేస్తున్నారన్నారు. ప్రైవేటీకరణ వల్ల తామంతా వీధిన పడతామని, ప్రభుత్వం స్పందించి తమకు ఉపాధి భద్రత కల్పించాలన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన



ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది, లింక్ వర్కర్లు

ప్రజాశక్తి -కోటవురట్ల : జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫర్ ఇండియా లింకు వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో పందూరు గ్రామంలో లైంగికంగా సంక్రమించే ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. హెచ్‌ఐవి ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహనతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష లేకుండా అనుసరించాల్సిన విధానాలపై వివరించారు గ్రామంలో పలువురికి రక్త నమూనాలు సేకరించారు. సచివాలయ సిబ్బంది, లింకు వర్కర్స్ అంబికా, కె.లక్ష్మి పాల్గొన్నారు.

చీడికాడ : మండలంలోని అప్పలరాజుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు "మీకు తెలుసా?' హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీమ్ సూపర్‌వైజర్ టి చందు మాట్లాడుతూ నాకో నేతృత్వంలో మీకు తెలుసా" కార్యక్రమం ద్వారా ప్రజల్లో హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అపోహలు పోయేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. హెచ్‌ఎం బిఎస్ఆర్ కల్యాణి, ఎఎన్ఎం కె.మణి, ఆశవర్కర్ బివి.లక్ష్మి, సిఎల్‌డబ్ల్యు ఉద్దీప పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

● హోటల్స్, ఐస్‌క్రీం దుకాణాల్లో నాణ్యతాలేమిపై తహశీల్దార్ ఆగ్రహం



ఐస్‌క్రీం పార్లర్‌లో తనిఖీలు చేస్తున్న తహశీల్దార్, ఆహారభద్రత అధికారులు

ప్రజాశక్తి- కోటవురట్ల : హోటల్స్, ఐస్‌క్రీం సెంటర్లలో ఆహార పదార్థాల నాణ్యతాలేమిపై తాహసిల్దారు జానకమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మంగళవారం తాహసిల్దారు జానకమ్మ ఆధ్వర్యంలో ఆహార భద్రతాధికారులు పలు హోటల్స్, దుకాణాలపై పదార్థాల నాణ్యత ప్రమాణాలపై విస్తృత తనిఖీలు చేపట్టారు తొలుత నవరస హోటల్, గ్రీన్ ఫుడ్ కోర్ట్, మహలక్ష్మి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ తనిఖీ చేశారు, అనంతరం అరుణ్ ఐస్ క్రీమ్ తయారీ కేంద్రం వద్దకు వెళ్లి ఐస్ క్రీమ్ తయారీ విధానం, వాడుతున్న మిల్క్ పౌడర్ ఇతర రసాయనాలను పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మూడు రోజుల్లో కాలం చెల్లనున్న ఐస్‌క్రీమ్‌లను పెద్ద మొత్తంలో స్టాకు ఉంచడం పట్ల అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఐస్‌క్రీమ్‌ల తయారీపై ప్రశ్నించారు. పంచదార లేకుండా క్రీములు ఎలా తయారు చేస్తారు అని నిర్వాహకులపై మండిపడ్డారు, ఐస్ క్రీమ్ తయారీకి వాడుతున్న నీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు సమీపంలో మినరల్ వాటర్ లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు, అనంతరం పలు ఐస్ క్రీములు, కుల్ఫీలు, సహా వివిధ ఆహార పదార్థాలను శాంపిల్స్ సేకరించి, తీసుకువెళ్లారు, ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి రవికుమార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఎటువంటి తినబండారాలు తయారుచేసిన ఉపేక్షించేది లేదని అన్నారు, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 24 క్రిమినల్ కేసులు, 60 వరకు యార్డ్ డూప్లికేషన్ కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు, కార్యక్రమంలో ఆర్ఐ ఊర్వదరావు, గ్రామ రెవెన్యూ అధికారి అప్పారావు పాల్గొన్నారు.

హోటళ్లలో పదార్థాల నాణ్యతపై పరిశీలన

చీడికాడ: వంటకాల్లో హానికరమైన రసాయనాలు, ఇతర పదార్థాలను వాడరాదని తహసీల్దార్ బి.వి రాణి సూచించారు. మంగళవారం ఎంపిడిఒ, రెవెన్యూ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పలు హోటల్స్, టిఫిన్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా హోటల్స్‌లో ఏరోజు వంటకాలను ఆరోజే వినియోగదారులకు నాణ్యతతో, పరిశుభ్రంగా అందించాలని సూచించారు. మిగిలిపోయిన, పాచిపోయిన పదార్థాలను పెడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. రుచి కోసం ఆహారపదార్థాలపై హానికరమైన రసాయనాలు, రంగులు వాడొద్దని సూచించారు. అంతేకాక హోటల్స్‌లో గృహవసర గ్యాస్ సిలిండర్ల వినియోగం నేరమని, కమర్షియల్ సిలిండర్లను విధిగా వాడాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పరిశుభ్రత చెడకుండా హోటల్స్‌ను నిర్వహించాలని, పదార్థాలపై ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయప్రకాష్‌రావు, డిప్యూటీ తహసిల్దార్ రమేష్, వీఆర్వోలు సత్యనారాయణ, వరాహమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.



చీడికాడలో తనిఖీలు చేస్తున్న తహశీల్దార్ రాణి

బాలుర గురుకులం ప్రిన్సిపల్‌గా కోటేశ్వరరావు

ప్రజాశక్తి-గొలుగొండ : స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపాల్‌గా ఎం.కోటేశ్వరరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రిన్సిపాల్‌గా పని చేసిన రుత్తల రామకృష్ణ ఉద్యోగ విరమణ చేయడంతో ఆ స్థానంలో తెలుగు పండిట్ కోటేశ్వరరావు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ చైర్మన్ చిట్ల చలపతిరావు, ఎయిమ్ సభ్యులు సరమండ వీరబాబు, నర్సీపట్నం బాలికల రెసిడెన్షియల్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎం.శివ, గొలుగొండ ఎయిమ్ అధ్యక్షులు చిట్ల అప్పారావు, చిరంజీవి బుంగా రామకృష్ణ, జువ్వల వరహాలబాబు, కువరాల నర్సింగరావు, తాళబత్తుల మాణిక్యం నూతన ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కెవి.రమణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న విద్యాకమిటీ

అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోండి



.తహసిల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎంపిటిసి నాగేశ్వరరావు

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని పెదతీనార్ల రెవెన్యూ భూముల్లో ఎట్టి అనుమతులు లేకుండా లేఅవుట్ వేసి విక్రయాలు చేపడుతున్నారని, లేఅవుట్ దారులపై చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి సభ్యులు మెరుగు నాగేశ్వరరావు కోరారు.మంగళవారం తహసిల్దార్ అంబేద్కర్‌కు అక్రమ లేఅవుట్ పై ఫిర్యాదు చేశారు.పెదతీనార్ల రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్లు . 113-9 ఎ1, 113-9సి ,113-9ఇ, 114 లలో సుమారుగా 7 ఎకరాల భూముల్లో నలుగురు వ్యక్తులు కలిసి ఎటువంటి అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి సెంటు భూమి సుమారుగా రూ. లక్షా 20 వేల నుండి రూ.లక్షా 50 వేల చొప్పున విక్రయాలు జరిపారన్నారు. అక్రమ లేఅవుట్‌లో స్థలాలు కొనుగోలు చేసి, ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారు మోసపోకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. .లేఅవుట్‌కు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో విద్యుత్ మీటర్ కూడా ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. అంతేకాక డ్రైనేజీ, వీధిరోడ్లు ఏర్పాటు చేయలేదన్నారు ప్రజలను మభ్యపెట్టి స్థలాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు..

విశాఖలో సరికొత్త టివిఎస్ జుపిటర్ 110 ఆవిష్కరణ



టివిఎస్ జుపిటర్ 110 ఆవిష్కరిస్తున్న సంస్థ ప్రతినిధి వైభవ్ శేఖర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ద్విచక్ర, త్రిచక్ర వాహనాల విభాగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన టివిఎస్ మోటార్స్ తన సరికొత్త టివిఎస్ జుపిటర్ 110 వాహనాన్ని విశాఖపట్నం నోవాటెల్ హోటల్‌లో ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి వైభవ్ శేఖర్ మాట్లాడుతూ టివిఎస్ జుపిటర్ దేశవ్యాప్తంగా 65 లక్షల మంది వినియోగదారులను కలిగివుందని, తమ వినియోగదారులకు మరింత సౌకర్యాన్ని అందించేందుకు జుపిటర్ 110 వాహనాన్ని విడుదల చేశామని తెలిపారు. ఈ వాహనం శక్తివంతమైన 113.3 సీసీ, సింగిల్ సిలిండర్, 4 స్ట్రోక్ ఇంజిన్ కలిగి ఉందని, మునుపటి వెర్షన్‌తో పోలిస్తే పది శాతం అధికమైన మైలేజీ టెక్నాలజీతో ఉంటుందని తెలిపారు. ఆరు విభిన్న రంగులలో లభ్యమవుతుందని, ఆంధ్రప్రదేశ్‌లో దీని ప్రారంభ ఎక్స్ షోరూం ధర రూ.77,200తో ప్రారంభమవుతుందని వెల్లడించారు.

విశాఖ పోర్టులో టూరిజం యాజమాన్యాలతో సమావేశం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో క్రూయిజ్ టూరిజం, మౌలిక వసతుల అభివృద్ధిపై పోర్టు పరిపాలనా భవనంలోని మంథన్ మందిరంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. విశాఖలోని ప్రముఖ పర్యాటక నిర్వాహకులు, ట్రావెల్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, విశాఖ జిల్లా పర్యాటక అధికారుల సహకారంతో ఈ సమావేశాన్ని పోర్టు అధికారులు నిర్వహించారు. అంతర్జాతీయ పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం చుట్టూ అభివృద్ధి చేయాల్సిన పర్యాటక ప్రదేశాలపై అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో భారత ప్రభుత్వ ఉద్దేశాన్ని పోర్టు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక సౌకర్యాలను తెలియజేశారు. సమావేశంలో ఏపి టూరిజం రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్, పోర్టు అధికారులు, టూరిజం ఆపరేటర్లు పాల్గొన్నారు.

కెజిబివి విద్యార్థినులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -నక్కపల్లి : జిల్లా కలెక్టర్, సమగ్రశిక్షా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మంగళవారం విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గొడిచర్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ .సుకన్య, గైనకాలజిస్టు డాక్టర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న బాలికలకు వైద్యపరీక్షలు చేసి, మందులను అందజేశారు. ఎంఇఒ నరేష్ మాట్లాడుతూ, వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ,తగు జాగ్రత్తలు పాటించాలనిఉపాధ్యాయులను, విద్యార్థులను అప్రమత్తం చేశారు. వర్షాలకు దెబ్బతిన్న భవనాల వద్ద పిల్లలు సంచరించుకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని వైద్యులు పరిశీలించారు. కార్యక్రమంలో కెజిబివి స్పెషలాఫీసర్ సలీమా, ఆషా, శిరీష, లక్ష్మి, భూలక్ష్మి స్వర్ణలత పాల్గొన్నారు.

5న మరిడిమాంబ పండగ

ప్రజాశక్తి - గొలుగొండ : మండలంలోని పాతకృష్ణదేవిపేట గ్రామ దేవత మరిడిమాంబ పండుగను ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్నట్లు సర్పంచ్ పందిరి సత్యనారాయుడు తెలిపారు. దీనికి సంబంధించి భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గురువారం వేకువజాము నుంచి పూజలు ప్రారంభం కానున్నాయన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవాలిందిగాకోరారు.

మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై

ఐక్య పోరాటం

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్
- ఎఐటియుసి కార్మిక ప్రదర్శనకు ఘన స్వాగతం



ఎఐటియుసి కార్మిక ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతున్న కుమార్, తదితరులు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారా తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎఐటియుసి అఖిల భారత కౌన్సిల్ సమావేశాల సందర్భంగా సరస్వతి పార్క్ నుంచి ప్రారంభమైన కార్మిక ప్రదర్శనకు సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తరుపున డాబా గార్డెన్స్ బాటా షోరూం వద్ద పువ్వులు జలుతూ ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెడుతోందని విమర్శించారు. ఇదే సమయంలో యాజమాన్యాలకు లాభాలు చేకూర్చే విధంగా కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి, కార్మికులకు నష్టం చేయపూనుకుందన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకుండా ప్రైవేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. దీనిపై 1300 రోజులుగా, విశాఖపట్నంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా పోరాటం చేయడం వల్లే నేటివరకు ప్రైవేటీకరణపై ముందుకు వెళ్లలేకపోతోందన్నారు.

ఇదే ఐకమత్యంతో పట్టుదలతో భవిష్యత్తులో కార్మిక హక్కుల రక్షణకు ఐక్య పోరాటాలు నిర్వహించాలని, దీనికి సిఐటియు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.ఐక్య పోరాటాల ద్వారానే ఈ ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పిగొట్టగలమన్నారు. ఈ సందర్భంగా కార్మిక ఐక్యత వర్ధిల్లాలని,ఐక్య పోరాటాల వర్ధిల్లాలని, ప్రైవేటీకరణ విధానాలు నశించాలని, లేబర్ కోర్స్ రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.జగన్, ఎస్. జోతీశ్వరరావు, పి. మణి, వై.రాజు, ఎం.సుబ్బారావు, వి. కృష్ణారావు, వి.తులసీరాం, అప్పలరాజు, జి.పోలేశ్వరరావు, టి. నూకరాజు, నాయుడు, అనిల్‌తోపాటు పెద్దఎత్తున కార్మికులు, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు

హత్యాచార ఘటనపై నిరసన



సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశాలు

ప్రజాశక్తి - చీడికాడ : కోల్‌కత్తాలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారాన్ని ఖండిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, మండలంలోని పెద్ద గోగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సీఐటీయూ మండల కార్యదర్శి ఆర్ దేముడునాయుడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దేవుడు నాయుడు మాట్లాడుతూ హత్యాచార ఘటనకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకుని శిక్షించాలన్నారు. . బెంగాల్ ప్రభుత్వం అసలు దోషులను దాచి పెడుతూ, ఒక్కరిని మాత్రమే అరెస్టు చేయటం దుర్మార్గమన్నారు. ఇంటా, బయట పనిప్రదేశాల్లో మహిళల రక్షణకు ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దోషులను కఠినంగా శిక్షించేంతవరకు పోరాటాలు సాగుతూనే ఉంటాయన్నారు. నిర్భయ, దిశ లాంటి ఘటనల్లో తక్షణ చర్యలు, న్యాయం జరిగి ఉంటే ఇటువంటి ఘటనలు పునరావృతమయ్యేవి కావని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఎల్ కామాక్షి మాట్లాడుతూ వేలాదిమంది ప్రాణాలు కాపాడిన డాక్టర్లకే ప్రాణరక్షణ లేకపోవడం సిగ్గుచేటన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపిడిఒ



అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఎంపిడిఒశ్రీనివాస్

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లి వీవర్స్ కాలనీలో అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం ఎంపిడిఒ శ్రీనివాస్ సందర్శించారు .పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి అంగన్వాడి టీచర్ దుర్గారాణిని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు కురవడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలకు వేడి ఆహారం అందించాలని , కాచి చల్లార్చిన నీరు ఇవ్వాలని సూచించారు .104 వాహన వైద్య బందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. డాక్టర్ వై నాయుడు గర్భిణులు ,బాలింతలు ,పిల్లలు, రోగులను పరీక్షించి మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది లక్ష్మీ, సత్యవతి, రమణ, మణి, శివలక్ష్మి పాల్గొన్నారు .

ఎస్ఐని కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-గొలుగొండ : గొలుగొండ ఎస్ఐగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామారావును గొలుగొండ పంచాయతీ పేటమాలపల్లి తెలుగుదేశం పార్టీ నాయకుల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు కె. శివ, తమ్మిల అప్పారావు, చిట్ల దేముడు, కూలి గడ్డియ్య పాల్గొన్నారు.



ఎస్ఐని అభినందిస్తున్న టిడిపి నేతలు

మట్టి గణపతులనే పూజించండి

- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



ఎమ్మెల్యే బండారుకు ప్రతిమను అందిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

ప్రజాశక్తి- మాడుగుల: వినాయక చవితి సందర్భంగా అందరూ మట్టి గణపతులను పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని మాడుగుల భారత నిర్మాణ సేవా ట్రస్ట్ పిలుపునిచ్చింది. మంగళవారం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి మట్టి వినాయక ప్రతిమను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 12ఏళ్లుగా ఏటా రెండు వేల నుంచి మూడు వేల వరకు మాడుగుల గ్రామంలో వినాయక చవితి ముందుగా మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ భాగంగా మట్టి వినాయకుని పూజించడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ మట్టి వినాయకుని, పూజించిన తర్వాత నీటిలో కలపడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ మట్టి వినాయకుని పూజించడం మీద అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి సామాజిక స్పృహ ఉన్న కార్యక్రమాలను నిర్వహిస్తున్న భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం నాయకులు బత్తుల తాతయ్య బాబు, పైలా ప్రసాదరావు, పుట్టా గంగయ్య , పుప్పాల అప్పలరాజు, రాయపు రెడ్డి కృష్ణ, సురేఖ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

'మిస్టర్ టీన్' ఆదిత్యకు అభినందన



ఆదిత్యను అభినందిస్తున్న ఏటికొప్పాక గ్రామస్తులు

ప్రజాశక్తి - యలమంచిలి : మండలంలోని మారుమూల గ్రామమైన ఏటికొప్పాక గ్రామవాసి నేషనల్ రికార్డు మిస్టర్‌టీన్ ఇండియా సబ్ టైటిల్ గెలుచుకోవడం ఆనందంగా ఉందని ఏటికొప్పాక గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. మంగుళవారం శానాపతి ఆదిత్య నాయుడును సత్కరించారు. స్థానిక జెడ్‌పిటిసి సంధ్యా రాము కుమారుడు ఆదిత్య నాయుడు 9 రోజులు పాటు బాలీవుడ్‌లో శిక్షణ పూర్తిచేసుకొని మిస్టర్‌టీన్ టైటిల్ సాధించాడు. ఈ ఘనత సాధించడం వెనుక అతని తల్లిదండ్రుల ప్రోత్సహం ఎంతైనా ఉందని ఆదిత్యనాయుడు అన్నారు. మోడలింగ్ ఫీల్డ్‌లో ఆలీక్టబ్ డైరెక్టర్ సబితా బోస్ తనకు శిక్షణ ఇచ్చారన్నారు. ఈ అవార్డును బాలీవుడ్ నటులు మధ్య తీసుకోవడం మధురస్మృతిగా ఆదిత్య అభివర్ణించారు. గ్రామపెద్దలు అన్నం వెంకటరావు, కరణం రవి, ఎర్రం చిట్టి నాయుడు, దేవరపల్లి రమణ, మొల్లేటి ప్రసాద్, తాడిరాజు, పెదపూడి వేణు, కొప్పున గణేశ్, అంజూరి నాగేశ్వరరావు, శానాపతి రాము పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన అవసరం

- నర్సింగ్ విద్యార్థులతో కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద



మాట్లాడుతున్న డాక్టర్ శివానంద

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : నేత్రదానం పట్ల నర్సింగ్ విద్యార్థులకు అవగాహన అవసరమని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శివానంద అన్నారు. 39 వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ వి.మీనాక్షి అధ్యక్షతన కెజిహెచ్ మీటింగ్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ శివానంద మాట్లాడుతూ,నర్సింగ్ స్టాఫ్, శిక్షణ పొందుతున్న నర్సింగ్ విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.. నర్సు లకు మాత్రమే కాకుండా కెజిహెచ్‌లో ఉన్న డాక్టర్స్ అందరికీ ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు.

జిల్లా ప్రోగ్రాం మేనేజర్, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి మాట్లాడుతూ, పక్షం రోజులపాటు నేత్రదానంపై పలుచోట్ల అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. నర్సులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించి, దీని ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడానికి తమవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తామని నర్సింగ్ విద్యార్థులు, నర్సులతో ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల వైద్యులు ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిర్మయి ప్రతిజ్ఞ చేయించారు. ఎల్‌వి ప్రసాద్ హాస్పిటల్, మోహ్సిన్ ఐ బ్యాంక్ ప్రతినిధి అభ్జిత్ జైన్ పవర్ ప్రెజెంటేషన్ ద్వారా నేత్రదానంపై అవగాహన కల్పించారు. .కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుమారు 200 మంది స్టాఫ్, నర్సింగ్ విద్యార్థులు ,కెజిహెచ్ సిఎస్‌ఆర్ ఎంఒ డాక్టర్ ధవళ భాస్కరరావు, నర్సింగ్ సూపరింటెండెంట్‌లు పద్మావతి, కల్పనా మౌళి, పారా మెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్లు ఎం.ఉమా శ్రీనివాస్, ఆర్. సురేష్, మోహిసిన్ ఐ బ్యాంకు టీమ్, ఐ డొనేషన్ కౌన్సిలర్‌లు సుజాత, పూర్ణిమ పాల్గొన్నారు.